# 2nd Foreign Office Consultations between India and Tanzania

June 16, 2022

## భారత్ మరియు టాంజానియా మధ్య 2వ విదేశాంగ కార్యాలయ సంప్రదింపులు

జూన్ 16, 2022

1. భారత్ మరియు టాంజానియా మధ్య 2వ విదేశాంగ కార్యాలయ సంప్రదింపులు, న్యూఢిల్లీలో 2022 జూన్ 16న జరిగాయి. ఈ చర్చల్లో భారతీయ పక్షానికి విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖలోని జాయింట్ సెక్రటరీ (ఈ&ఎస్ఏ) శ్రీ పునీత్ ఆర్. కుందల్ నేతృత్వం వహించారు, అలాగే టాంజానియా పక్షానికి టాంజానియా విదేశీ వ్యవహారాలు మరియు తూర్పు ఆఫ్రికా సహకార మంత్రిత్వ శాఖ డైరెక్టర్ (ఆసియా & ఆస్ట్రేలేషియా) అంబాసిడర్ సీజర్ సి. వైతారా సారథ్యం వహించారు.

2. ఈ సంప్రదింపుల్లో రాజకీయ, వాణిజ్యం మరియు పెట్టుబడులు, రక్షణ, సాంస్కృతిక, ప్రజా సంబంధాలు, అలాగే పరస్పరం ఆసక్తి గల ఇతర రంగాలతో సహా మొత్తం ద్వైపాక్షిక సంబంధాలన్నింటినీ సమీక్షించారు. ఐక్యరాజ్యసమితి (యూఎన్), తూర్పు ఆఫ్రికా కమ్యూనిటీ (ఈఏసీ), దక్షిణ ఆఫ్రికా అభివృద్ధి సహకారం (ఎస్ఏడీసీ) అలాగే ఆఫ్రికా ఖండ స్వేచ్ఛా వాణిజ్య ప్రాంతం (ఏఎఫ్‌సీఎఫ్‌టీఏ)తో సహా బహుళపక్ష మరియు ప్రాంతీయ అంశాలను కూడా చర్చించారు.

3. ద్వైపాక్షిక వాణిజ్యంలో వృద్ధి పట్ల ఇరు పక్షాలు సంతృప్తిని వ్యక్తం చేశాయి, 2021-22లో ద్వైపాక్షిక వాణిజ్యం 4.5 బిలియన్ డాలర్లను తాకింది. టాంజానియా యొక్క అతిపెద్ద వాణిజ్య భాగస్వాముల్లో భారత్ కూడా ఒకటి అలాగే టాంజానియాలోని అగ్రగామి ఇన్వెస్టర్లలో ఒకటిగా కూడా నిలుస్తోంది. వివిధ రంగాల్లో ద్వైపాక్షిక సహకారాన్ని మరింత బలోపేతం చేసుకోవడానికి ఇరు పక్షాలు అంగీకరించాయి అలాగే ఆరోగ్యం, విద్య, పోర్టుల అభివృద్ధి ఇంకా వ్యవసాయ రంగాల్లో అవకాశాలను అన్వేషించాయి. భారత్ యొక్క ప్రధానమైన అభివృద్ధి భాగస్వామిగా కూడా టాంజానియా ఉంది అలాగే టాంజానియాకు భారత్ 6 రుణ సదుపాయాల ద్వారా 1.1 బిలియన్ డాలర్లకు పైగా, ప్రత్యేకించి నగరాల్లో తాగునీటి సరఫరా మరియు నిర్వహణకు సంబంధించి రుణాలను అందించింది. రుణాలు, గ్రాంట్లు ఇంకా ఇతర యంత్రాంగాల ద్వారా టాంజానియాతో అభివృద్ధి భాగస్వామ్యాన్ని కొనసాగించే విషయంలో తమ నిబద్ధతను భారతీయ పక్షం పునరుద్ఘాటించింది.

4. ఇరు దేశాల మధ్య భాగస్వామ్యాన్ని ఉత్తేజితంగా ఇంకా పరస్పర ప్రయోజనకరంగా కొనసాగించడానికి ఉన్నత స్థాయి రాజకీయ పర్యటనలతో పాటు క్రమం తప్పకుండా ఉమ్మడి సంస్థాగత యంత్రాంగాల సమావేశాలను నిర్వహించేందుకు ఇరు పక్షాలు అంగీకరించాయి.

5. ఈ సంప్రదింపులు స్నేహపూర్వక ఇంకా సుహృద్భావ వాతావరణంలో జరిగాయి. తదుపరి విడత సంప్రదింపులను పరస్పరం అనుకూలమైన తేదీలో దార్ ఎస్ సలామ్‌లో నిర్వహించేందుకు ఇరు పక్షాలు అంగీకరించాయి.

**న్యూఢిల్లీ**

**జూన్ 15, 2022**

DISCLAIMER: This is an approximate translation. The original is available in English on MEA's website and may be referred to as the official press release.